

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి

బుక్కరాయసముద్రం : ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యోగులందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపిఎన్‌జిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల మాధవ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎపిఎన్‌జిఒ శింగనమల తాలూకా అధ్యక్షులు అక్కులప్ప అధ్యక్షతన తాలూకా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నగర కార్యదర్శి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఈమధ్యకాలంలో ఆర్థికపరమైన సమస్యలే ఎక్కు వగా వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి, మోహన్‌రావు, తాలూకా మాజీ కార్యదర్శులు సుదర్శన్‌శర్మ, కిరణ్‌కుమార్, తాలూకా కార్యవర్గ సభ్యులు గోపాల్, రామాంజనమ్మ, పుణ్యవతి, అరుణ, పవన్‌కుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతుకు భరోసానిచ్చేరా..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నిత్యం కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాలో గడిచిన రెండేళ్ల గా అధిక వర్షాలు రైతులను నష్టాలపాలు జేస్తున్నాయి. 2022 ఖరీఫ్‌లోనూ అధిక వర్షాలతో వేరుశనగ, పత్తి, మిరప రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఏ మేరకు ఆదుకోనుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో నష్టపోయిన రైతులకు ఏదైనా భరోసా కల్పించే మాటను చెబుతారా అని ఎదురు చూస్తున్నారు. జిల్లాలో 2022 ఖరీఫ్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 16 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 11 లక్షల ఎకరాల వరకు వేరుశనగ సాగైంది. వాస్తవానికి వేరుశనగ సాధారణ సాగు 16 లక్షల ఎకరాలయితే గత కొంతకాలంగా ఈ సాగు తగ్గుతూ వస్తోంది. మంచి వర్షాలు పడినా ఖరీఫ్‌లో వేరుశనగ సాగు ఆశించినంత పెరగలేదు. వేసిన పంట కూడా అధిక వర్షాలతో నష్టపోయారు. ఇక పత్తి పంట రెండు లక్షల ఎకరాలకుపైగా సాగైంది. ఈ పంటపై అధిక వర్షాల ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. కొన్ని చోట్ల నకిలీ విత్తనాలు కూడా రైతులను ముంచేశాయి. మిరపకు నల్లి తెగులుతో దిగుబడి తగ్గింది. అన్నిరకాలుగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఏ రకంగా ఆదుకుంటుందోనని ఎదురు చూస్తున్నారు. ఈ పర్యటనలో మంత్రి రైతులకు పరిహారం అందించే విషయంపై ఏదైనా ప్రకటన చేస్తారేమోనని ఎదురుచూస్తున్నారు.

నేడు వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాకు రాక

కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయం

రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని చెబుతున్నా ఆచరణలో ఒట్టి మాటలుగానే ఉన్నాయి. గడిచిన మూడేళ్లుగా ఇచ్చిన కార్డులన్నీ కలిపి 7500 ఇచ్చినట్టు చూపుతున్నారు. అయినప్పటికీ వీరికి పంటరుణాలు గాని, పంట నష్టపరిహారం గాని అందే పరిస్థితులు లేవు. 2022-23వ ఆర్థిక సంవత్సరంలో కౌలు రైతులు జాయింట్ లయబులిటీ గ్రూపుగానున్న ఒక్క గ్రూపుకు రూ.1.15 లక్షలు మాత్రమే ఇచ్చారు. పరిహారం పరిస్థితి ఏ మాత్రం కౌలు రైతుకు దక్కడం లేదు.

సమస్యలు ఎక్కడి వక్కడే

వ్యవసాయ శాఖ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. కనీసం మట్టి నమూనాలు పరీక్షించే ల్యాబొరేటరీలూ లేకుండాపోయాయి. మొబైల్ ల్యాబొరేటరీ ఏర్పాటు చేసినా సిబ్బంది లేక అది కార్యాలయంలోనే మురుగుతోంది. ఇక ఇతర చోట్ల ఉన్నా అక్కడా సిబ్బంది కొరతతో ఆగిపోయి ఉన్నాయి. మండల వ్యవసాయాధికారుల కొరత వెంటాడుతోంది. ఒక్కో అధికారి రెండు, మూడు మండలాల ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. ఇక ఉద్యానవన శాఖలో ఏకంగా ఒక ఉద్యానవన అధికారికి 12 మండలాలు ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. దీంతో రైతులకు ఏమైనా ఇబ్బందులొస్తే సలహాలిచ్చే వారు కూడా లేకుండాపోయారు. గ్రామ స్థాయిలోనే రైతులకు అవసరమైన తోడ్పాటు అందించేందుకు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఉన్న చోట కూడా ఎరువులు మినహా ఏవీ అందుబాటులో ఉండటం లేదు. ఇలా అనేక సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి.



నేడు వ్యవసాయ శాఖ మంత్రి రాక

వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి నేడు అనంతపురం జిల్లాకు రానున్నారు. ఎఎఫ్ ఎకాలజీ కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న రాయలసీమ ఎఫ్‌పిఒల సదస్సుల్లో ఆయన పాల్గొననున్నారు. అనంతపురం నగర శివార్లలోని విభిన్న ప్రతిభావంతుల కేంద్రంలోని అడిటోరియంలో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుల్లో వ్యవసాయ శాఖ మంత్రితోపాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషచరణ్ శ్రీ, వ్యవసాయ శాఖ కమిషనర్ చేవూరి హరికిరణ్, ఉద్యానవన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్.శ్రీధర్ పాల్గొంటున్నారు.



గుత్తి మండల పరిషత్ కార్యాలయం

ఆ నలుగురే దిక్కు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లా గుత్తి మండలానికి నలుగురే పంచాయతీ కార్యదర్శులు దిక్కయ్యారు. పంచాయతీ కార్యదర్శుల కొరతతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఉద్దేశం నీరుగారుతోంది. సంక్షేమ పథకాల అమలుతీరు అటకెక్కుతోంది. సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శుల పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుత్తి మండలంలో 24 పంచాయతీలకు నలుగురే కార్యదర్శులు
గ్రామాల్లో కుంటుబడుతోన్న అభివృద్ధి

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి మండలంలో దాదాపు 50 వేల జనాభా ఉంది. 24 గ్రామపంచాయతీలు, 35 గ్రామాలు ఉన్నాయి. 13 గ్రామ సచివాలయాలు కలవు. లెక్క ప్రకారం ప్రతి పంచాయతీకి ఒక కార్యదర్శి ఉండాలి. అయితే 24 గ్రామ పంచాయతీలకు నలుగురు కార్యదర్శులు మాత్రమే విధి నిర్వహణలో ఉన్నారు. బేతాపల్లి, ఎంగన్నపల్లి, ఊటకల్లు, కరిడికొండ, ఉబిచెర్ల, ధర్మాపురం, చెర్లోపల్లి, పెద్దొడ్డి గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎస్.సాదిక్‌వలి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి డి.ధనలక్ష్మి విధి నిర్వహణలో బసినేపల్లి, బసినేపల్లి తండా, మాముడూరు, తురకపల్లి, కొత్తపేట, తొండపాడు, టి.కొత్తపల్లి, వన్నెదొడ్డి పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు జక్కలచెరువు, కొజ్జేపల్లి, లచ్చానుపల్లి, రజాపురం, ఇసురాళ్లపల్లి గ్రామ పంచాయతీలకు పనిచేస్తున్నారు. మరొక కార్యదర్శి మసూద్ అలీ అబ్బేదొడ్డి, బ్రాహ్మణపల్లి, పి.ఎర్రగుడి పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మూడు నెలలుగా సెలవులో ఉన్న ఆయన ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి విధులకు హాజరవుతున్నారు. మసూద్ అలీ పూర్తిస్థాయిలో కోలుకోలేదు. మరో వ్యక్తి సాయంతోనో లేక స్టాండ్ ద్వారా ఆయన నడవాల్సి ఉంది. పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాల నిర్వహణతో పాటు సంక్షేమ పథకాలు, సచివాలయ ఉద్యోగులపై పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ, జనన, మరణ ధ్రువీకరణ విధులు నిర్వర్తించాలి. అయితే కార్యదర్శి సాదిక్ వలీ 8 గ్రామపంచాయతీలు, ధనలక్ష్మి 8 గ్రామ పంచాయతీలు, సుబ్బరాయుడు 5 పంచాయతీలు, మసూద్ అలీ మూడు పంచాయతీల్లో విధులు నిర్వహించాల్సి ఉంది.

సుదూర ప్రాంతాల్లో సచివాలయాలు..

ఒక గ్రామ పంచాయతీ నుంచి మరొక గ్రామ పంచాయతీకి మధ్య 15 నుంచి 20 కిలోమీటర్లు దూరం ఉంటోంది. గ్రామ సచివాలయాలు కూడా సుదూర ప్రాంతాల్లో ఉండడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు జాప్యం జరుగుతోంది. ఆయా గ్రామాల ప్రజలు కూడా పనుల నిమిత్తం కార్యదర్శుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

గ్రామ స్వరాజ్యం ఉద్దేశం గాలికి..

గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థ అమలులో భాగంగా సచివాలయ ఉద్యోగులను నియమించారు. రూ.లక్షలు వెచ్చించి గ్రామ సచివాలయాల భవనాలను నిర్మించారు. కానీ పంచాయతీ కార్యదర్శుల కొరతతో సంక్షేమ పథకాల అమలు తీరు అటకెక్కింది. సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

ఖాళీల వివరాలు ఉన్నతాధికారులకు పంపాం..
శివాజీరెడ్డి, ఈవోఆర్డీ, గుత్తి

మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టుల వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఖాళీ పోస్టుల భర్తీ పట్ల ఉన్నతాధికారుల నుంచి సానుకూలంగా స్పందన లభించింది. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

5న అప్పర్ భద్రా నిర్మాణంపై రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అప్పర్ భద్రా నిర్మాణంతో జిల్లా నీటి వనరులకు ప్రమాదం అనే అంశంపై ఈ నెల 5వ తేదీన ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర డ్యాంపై భాగాన నిర్మిస్తున్న అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలకు ముఖ్యంగా అనంతపురం జిల్లాకు శాపంగా మారనుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజకీయ పార్టీలు, మేధావులు, నిపుణులు అభ్యంతరాలు చెబుతున్నా వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందించడం కేంద్ర ప్రభుత్వం వీటిని ఆమోదించిందన్నారు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిందన్నారు. అంతర్జాతీయ సహజ నీటి సూత్రాలకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టును కర్నాటక బిజెపి ప్రభుత్వం రూపొందించగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదించిందన్నారు. త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి మన ప్రాంతాన్ని బలి పెడుతోందన్నారు. ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలో అప్పర్ భద్రాకు రూ.5300 కోట్లు కేటాయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పోలవరానికి నిధులు ఇవ్వని కేంద్రం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసే అప్పర్ భద్రా ప్రాజెక్టు నిధులు ఇవ్వడంపై రాయలసీమ రైతాంగంలో భయాందోళనలు కలిగిస్తోందన్నారు. రాయలసీమను ఎడారి కాకుండా కాపాడుకోవడానికి ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, రైతులు వివిధ సంస్థలతో ఈ నెల 5న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని అభిప్రాయాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ పథకాలు

జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

ప్రజాశక్తి నార్పల

అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను అందించేందుకు రైతు భరోసా సిబ్బంది కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ సూచించారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని నాయనపల్లి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు పంట నమోదుతోపాటు ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. అలాగే పిఎం కిసాన్ లబ్ధిదారులు సైతం ఇకెవైసి చేయించుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న కౌరుదారులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఇకపోతే నిస్సహాయ స్థితిలో ఉంటున్న రైతుల సహాయార్థం ఏర్పాటు చేసిన రైతు జీవనరేఖ హెల్ప్ లైన్ నంబర్ 9490900800- 08554-297328కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం నార్పల-2లోని రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొని జీవనరేఖ కార్యక్రమంపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, సభ్యులు, రైతు భరోసా సిబ్బంది సరస్వతి, శ్రీజ, ఎఇఒ శైలజ, పశువైద్యాధికారి గోవిందరాజు, రైతులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని శనగల గూడూరు రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం గ్రామస్థాయి అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతుడూ ఈ రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పీఎం కిసాన్ కోసం ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కాత్యాయని, గ్రామ రైతులు, సర్పంచి, ఉప సర్పంచి, ఆర్‌బికె సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



పుట్లూరు మండలం శనగలగూడూరులో చీనీతోటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

సహకార వ్యవస్థ పటిష్టతకు చర్యలు

105 వసంతంలోకి ఎడిసిసిబి.. : ఛైర్‌పర్సన్ లిఖిత

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం సహకార వ్యవస్థను పటిష్ట పరుస్తూ ప్రజలకు సహకార సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ నిఖిత అన్నారు. ఎడిసిసిబి ఏర్పాటు చేసి 104 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నగరంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎడిసిసి సిఇఒ రామ్‌ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ ప్రభుత్వం సహకార వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేశంలో సహకార వ్యవస్థ పటిష్టం కోరుతూ రూ.20 కోట్ల షేర్ క్యాపిటల్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైసిపి అన్నారు. ఇందులో భాగంగానే భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక సహకార బ్యాంకు ద్వారానే రైతులకు, సామాన్య ప్రజానీకానికి లబ్ధి చేకూర్చే క్రమంలో ఆర్‌బికెలు, గోడౌన్లు, అమూల్ పాలవెలువ, రైతులకు పనిముట్లు, మహిళలకు ప్రోత్సాహం టాక్స్ వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సహకార వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. చరిత్రలో లేనివిధంగా సహకార బ్యాంకు ఏర్పడిన 100 సంవత్సరాల తర్వాత 101 వ సంవత్సరంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించి తమ తండ్రి వీరాంజనేయులను ఛైర్మన్‌గా ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన బ్రాంచ్‌ల సిబ్బంది, టాక్స్ సిబ్బందిని, సొసైటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసిబి మాజీ ఛైర్మన్ కామెడీ వీరాంజనేయులు, బ్యాంకు డైరెక్టర్లు జనార్ధన్‌రెడ్డి, సిఇఒ రామ్‌ప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖారాణి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగరాజురెడ్డి, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, డిసిఒ ప్రభాకర్‌రెడ్డి, డిసిఎఒ నాగరాజు, దినేష్‌కుమార్, డిజిఎం సుఖదేవ్‌బాబు, బిజిఎం రవికుమార్, బ్యాంకు సిబ్బంది ఆర్‌వి.రెడ్డి, పద్మనాభం, భరత్, తదితరులు పాల్గొన్నారు.



ఎడిసిసిబి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్ లిఖిత, బ్యాంకు సిబ్బంది

మాతృశాఖకు జిల్లా సమగ్రశిక్ష ఎపిసి బదిలీ

ఇన్‌ఛార్జి బాధ్యతలు డీఈవోకు అప్పగింత
ఉత్తర్వులు జారీ చేసిన ఎస్‌పిడి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఎపిసి) కె.తిలక్ విద్యాసాగర్‌ను మాతృశాఖ (కళాశాల విద్యాశాఖకు బదిలీ చేస్తూ ఎస్‌పిడి సురేష్‌బాబు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇన్‌ఛార్జి ఎపిసిగా జిల్లా విద్యాశాఖ అధికారికి బాధ్యతలు అప్పగించారు. ఎపిసి కె.తిలక్ విద్యాసాగర్ రెగ్యులర్ బాటనీ లెక్చరర్‌గా కర్నూల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ ఫర్ మెన్ కళాశాలలో పనిచేస్తుండేవారు. ఆయన డిప్యూటేషన్ మీద కర్నూల్ జిల్లా సమగ్రశిక్ష పీవోగా ఎడాది పాటు పనిచేశారు. ఆ తర్వాత 2020 ఆగస్టులో అనంతపురం జిల్లాకు పీవోగా బదిలీ అయ్యారు. ఇప్పటికి మొత్తం మూడున్నర సంవత్సరాలు పాటు ఎపిసిగా విధులు నిర్వర్తించారు. ఈయనది కర్నూల్ జిల్లా సొంత ఊరు కావడంతో కుటుంబం అక్కడే ఉంది. ఈయన రాకపోకలు చేస్తున్నారు. ఇలా రాకపోకలు చేయడానికి ఇబ్బందిగా ఉందన్న ఉద్దేశంతో తనను మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని ఇప్పటికి రెండు సార్లు ఎస్‌పిడికి లెటర్లు పెట్టుకున్నారు. అందులో భాగంగా ఆయన్ను మాతృశాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన త్వరలో రిలీవ్ కానున్నారు.

తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

తాను రెండున్నర సంవత్సరాల పాటు అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఎపిసిగా విధులు నిర్వర్తించానని తిలక్ విద్యాసాగర్ తెలిపారు. తనకు ఇప్పటి వరకు కలెక్టర్, జెసి, ఎస్‌పిడి, ఆర్‌జెడి, డిఇఒ, ఇతర ఉన్నతాధికారులు, కింది స్థాయి ఉద్యోగులు, పాత్రికేయులు బాగా సహకరించారన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి : డిఆర్ఒ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్


జిల్లాలోని ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్‌ను అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ శాఖ అధికారి బి.గాయత్రీదేవి పిలపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2010 నుంచి 2016 మధ్య కాలంలో ఆధార్ కార్డ్ పొందిన వారితో పాటు, ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి తమ ఆధార్‌ను నవీకరణ (అప్‌డేట్) చేసుకోవాలన్నారు. ఒక దేశం.. ఒక రేషన్ కార్డు కార్యక్రమం కింద లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుంచైనా రేషన్ పొందే అవకాశంతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునే వారు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు బ్యాంకు ఖాతాలు, ధృవపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డ్, రేషన్‌కార్డ్, వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలలోపు వారు ఆధార్ నమోదు, నవీకరణలు వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆసుపత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేయాలన్నారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడం పూర్తి ఉచితంగా 2 సార్లు అవకాశం ఉందన్నారు. విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని సూచించారు. మార్చి 31వ తేది వరకు ఆధార్ అప్‌డేట్ ఉచితంగా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డిఆర్‌డిఏ పీడీ, డిఇఓ, ఐసిడిఎస్ పీడీ, ఎల్‌డిఎం, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుంతకల్లు రైల్వే అభివృద్ధికి రూ.8406 కోట్ల కేటాయింపు

డిఆర్‌ఎం వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-గుంతకల్లు

గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో పలు అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.8406 కోట్లు కేటాయించినట్లు డిఆర్‌ఎం వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రంలోని ట్రాక్షన్ లోకో షెడ్ నిర్మాణానికి రూ.5.06 కోట్లు, గుంతకల్లు-ధర్మవరం మార్గమధ్యలో ట్రాక్ పునరుద్ధరణకు రూ.40 కోట్లు, నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం ఏర్పాటుకు రూ.202 కోట్లు కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా వాడి, గుత్తి, రేణిగుంట బైపాస్ లైన్ల నిర్మాణానికి రూ.383 కోట్లు, గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ లైన్ల నిర్మాణ పనుల కోసం రూ.950 కోట్లను కేటాయించిందన్నారు. అదేవిధంగా కల్లూరు-ధర్మవరం డబ్బింగ్ లైన్ల పనులను పూర్తి చేయడంతో పాటు డివిజన్ పరిధిలోని 17 స్టేషన్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎడిఆర్‌ఎంలు సూర్యానారాయణ, సుధాకర్, డిసిఎం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుంతకల్లు డిఆర్‌ఎం వెంకటరమణారెడ్డి

జిపిఎస్ విధానాన్ని ప్రతిఘటిద్దాం

యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామప్పచౌదరి

ప్రజాశక్తి-గుంతకల్లు

రాష్ట్ర ప్రభుత్వం మొండిగా అనుసరించాలని చూస్తున్న జిపిఎస్ విధానాన్ని సమిష్టిగా ప్రతి ఘటిద్దామని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామప్పచౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సరోజినీనాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడు రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతం లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలా కాకుండా జిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సంఘటితం కావాలన్నారు. ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని ధర్మస్థలిలో సంకల్ప దీక్ష సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం ఈ సభను అడ్డుకునేందుకు పోలీసులతో అరెస్టులు చేయించడం బాధాకరమన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతినెలా 1న జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గుంతకల్లు పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా రాజ్‌కుమార్, శంకరయ్య, గౌరవాధ్యక్షులుగా మల్లికార్జున, కోశాధికారిగా యల్లన్న, ఉపాధ్యక్షులుగా విశాలాక్షి, రఫీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కోశాధికారి రాఘవేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

గుత్తి : మండలంలోని కరిడికొండ గ్రామంలో డాక్టర్ దేవేంద్రనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం స్పర్శపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఆరోగ్య సిబ్బంది ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శరీరంపై స్పెషల్ లేకుండా రాగి రంగులో మచ్చలు ఉంటే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రామకృష్ణ, ఓబులమ్మ, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఒ వెంకటేశ్వర్లకు సన్మానం

గుత్తి : పదవీ విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి తలారి వెంకటేశ్వర్లను అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఉప తహశీల్దార్లు కె.హాజీవలి, లత, ఆర్ఐ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు

గుత్తి : ఆరెకటికల ఆరాధ్య దైవమైన సునామా జకనీమాత ఉత్సవాలు శుక్రవారం ముగిసాయి. పట్టణంలోని సునామా జకనీ మాత ఆలయంలో రెండు రోజులపాటు ఉత్సవాలు జరిగాయి. ఉత్సవాలకు ఏపీతోపాటు తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారి విగ్రహానికి అయ్యప్పస్వామి ఆలయంలో గంగాస్నానం చేయించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఉత్సవాలకి హాజరైయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.వన్నూరుబి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వైవిఆర్‌ను ఆశీర్వదిస్తున్న పూజారి

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే అనంత, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

మహిళలు కుట్టు, అల్లికలు వంటి చేతివృత్తుల్లో నైపుణ్యం సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. శుక్రవారం స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని ఆదర్శ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (అశ్వ) జన శిక్షణా సంస్థాన్, కాన్ఫడ్రేషన్ ఆఫ్ ఇండియస్ టెక్స్ టైల్ ఇండస్ట్రీ సహకారంతో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 35 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అలాగే శిక్షణలో ఉన్న 60 మంది ట్రైనీ మహిళలకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (అశ్వ) గత 15 సంవత్సరాలుగా మహిళలు, బాలల రక్షణ , సంరక్షణ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే ఇప్పటికీ వరకు దాదాపు 5000 మందికిపైగా మహిళలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వ సంస్థ అధినేత ఓబులపతి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, నాబార్డు ఎజిఎం కె.అనురాధ, బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి , ఎపి సిఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్‌షరీఫ్, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, యూనిసేఫ్ జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, వైసిపి మాజీ మహిళా అధ్యక్షురాలు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

పార్టీలకతీతంగా మెరుగైన సేవలందిస్తా


విడపనకల్ ఎంపిపిగా కరణం పుష్పావతి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఉరవకొండ

సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని నూతనంగా ఎంపికైనా విడపనకల్ ఎంపిపి కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణ అధికారి అంజుమన్ సుల్తాన్, ఎంపిడిఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం విడపనకల్ మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పుష్పావతి భీమిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వరరెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజల సమస్యలను తెలుసుకుని సమన్వయంతో పరిష్కరిస్తామన్నారు. అనంతరం కరణం పుష్పావతి భీమిరెడ్డి దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, జెడ్పిటిసి హనుమంతు, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, వైసిపి రాష్ట్ర రాష్ట్ర నాయకులు భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, మాధవరెడ్డి, సర్పంచులు లెజెండ్ మోదుపల్లి రామాంజనేయులు, రఘురాములు, ఉమాశంకర్, రాజశేఖర్, దేవరాజు, కేసన్న, రామాంజనేయులురెడ్డి, జయసింహ, ఎంపిటిసిలు రాజశేఖర్, ఓబులేసు, తిమ్మరాజు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుశీలమ్మ, డైరెక్టర్ రమేష్, ఉరవకొండ ఎంపిపి చంద్రమ్మ, విడపనకల్ పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీరాములు, విద్యా కమిటీ ఛైర్మన్ గిరిబాబు, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి



భక్తులతో కిటకిటలాడిన సాయిబాబా ఆలయం, ప్రతిష్టించిన సాయిబాబా విగ్రహం

వైభవంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన షిరిడీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం ఘనంగా బాబా విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదపండితులు నంద్యాలకు చెందిన లక్ష్మీనారాయణశర్మ, ఆచార్యత్వాన శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దత్తాత్రేయ, ఆంజనేయ, లక్ష్మీ విగ్రహ ప్రతిష్ట చేశారు. తర్వాత విగ్రహాల ప్రాణప్రతిష్ట, కక్షజ్వాల కూష్మాండబలిదానం, పూర్ణహుతి, కలశ ఉద్వాసన, కుంబాభిషేకం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎస్ఐ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. ఆలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి రూ.10లక్షలు అందజేసినట్లు ఆలయ కమిటీ నెంబర్లు తెలిపారు. అలాగే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, కుమారుడు అస్మిత్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, గుంతకలు మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ నైరుతిరెడ్డి, పేరం నాగిరెడ్డి, విఆర్ రామిరెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బిజెపి : కాంగ్రెస్

ప్రజాశక్తి-తాడిపత్రి

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యనారాయణరెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధికార కాంక్షతో ప్రభుత్వాల ఏర్పాటుకు దిగజారి ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటుపరం చేయడాన్ని దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ బిజెపి పాలనపై ప్రజలు విసుకు చెందారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన 'హత్ సే హత్' జోడో పాదయాత్రతో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎందుకంటే జోడోయాత్రకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చి విశేష స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌ఛార్జి నాగిరెడ్డి, పెద్దవడుగూరు కన్వీనర్ రామకృష్ణారెడ్డి, యాడికి కన్వీనర్ మధు, తాడిపత్రి కన్వీనర్ శంకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యనారాయణరెడ్డి

అనంత జెఎన్‌టియుకు పూర్వ విద్యార్థుల వితరణ



జెఎన్‌టియు విసి రంగజనార్ధన్‌కు విరాళం అందజేస్తున్న పూర్వపు విద్యార్థులు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో 1989-93లో చదివిన పూర్వ విద్యార్థులు వర్శిటీ అభివృద్ధి కోసం రూ.4.68 లక్షలు విరాళం అందజేసినట్లు ఉపకులపతి జి.రంగజనార్ధన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వర్శిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో విశ్వవిద్యాలయం, కళాశాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, డైరెక్టర్లు వి.సుమలత, సి.శోభాబిందు, ఆర్.కిరణ్మయి, సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పి.సుజాత, పూర్వ విద్యార్థులు అశోక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


భూసార సంరక్షణ అందరి బాధ్యత : ఎడిఎ



భూసార పరీక్షపై అవగాహన కల్పిస్తున్న ఎడిఎ రోజా పుష్పలత

అనంతపురంసిటీ : భూసార సంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యతగా భావించాలని భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచాలకులు రోజా పుష్పలత సూచించారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక భూసార పరీక్ష కేంద్రంలో ఎస్-ఎస్‌బిఎన్ విద్యార్థులకు నేలలోని రకాలు, ఎలా సంరక్షణ చేసుకోవాలనే విషయాలను వివరించారు. ప్రతి విద్యార్థి కూడా రైతు కుటుంబాల నుంచి వస్తారని, కావున రైతులకు ఏ నేలల్లో ఎలాంటి పంటల సాగు చేసేందుకు అనుకూలంగా ఉంటాయో తెలుసుకుని వివరించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు శేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

బోండా ఉమాను కలిసిన దండు శ్రీనివాసులు



బోండాకు బొకే అందజేస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల : విజయవాడలోని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు నివాసంలో తెలుగు యువత రాష్ట్ర అధికార దండు శ్రీనివాసులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత విషయమై బోండా ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసినట్లు దండు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కూళ్లాయప్ప, పార్లమెంటు కోశాధికారి శ్రీనివాసులు, ఆదినారాయణ, బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

సిఎ ఫౌండేషన్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

అనంతపురం : సిఎ ఫౌండేషన్-2022 ఫలితాల్లో నలంద విద్యార్థులు బి.హేమంత్, కృష్ణ, అశోక్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి జిల్లా టాపర్స్‌గా ఉతీర్ణత సాధించినట్లు నలంద సిఎ అకాడమీ ఆంధ్ర, కర్ణాటక రీజినల్ హెడ్ కేతినేని మాధవరావు, ప్రిన్సిపాళ్లు ఖాజీబాబు, వినోద్‌బాబు తెలిపారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం స్థానిక కళాశాలలో అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2022 డిసెంబర్‌లో సిఎ ఫౌండేషన్ కోర్సులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో తమ విద్యార్థులు దీరజ్ కుమార్ 265, హర్షవర్ధన్ 257, అంబానీమెహతా 245, సయ్యద్ ఫాజల్ 233, యువరాజ్ 231, పార్థసారధి 220, శశిధర్ 211 మార్కులతో సిఎ ఇంటర్ కోర్సుకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ విజయంతో అనంతపురం నలంద సిఎ అకాడమీ నుంచి సిఎ ఇంటర్ కోర్సుకు అర్హత సాధించిన విద్యార్థులు సంఖ్య 492కు చేరుకుందన్నారు.

శింగనమల ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ అధికారిగా రమణానాయక్



డాక్టర్ రమణానాయక్

శింగనమల : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణ అధికారిగా జనరల్ సర్జన్ డాక్టర్ రమణానాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకూ ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రోషన్‌సాబ్ జిల్లాకేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో స్థానిక సిహెచ్‌సిలో జనరల్ సర్జన్‌గా పనిచేస్తున్న రమణానాయక్‌ను నియమించారు.

ప్రమాద రహిత డ్రైవర్లకు ఉత్తమ అవార్డులు

ఉరవకొండ : కొన్ని సంవత్సరాల నుంచి వేలమంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తూ ఆర్టీసీలో అంకితభావంతో విధులను నిర్వర్తిస్తున్న ముగ్గురు డ్రైవర్లకు అవార్డులు లభించాయి. ఉరవకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న ఎ.వెంకటేశులు, పి.బాషా, బిఎల్ నారాయణ శుక్రవారం అనంతపురంలోని ఆర్టీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీ దయాల్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులుతోపాటు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఛైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, డీఎస్పీ మహబూబ్‌బాషా, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకుంటున్న ఆర్టీసీ డ్రైవర్లు

సచివాలయం తనిఖీ



ప్రజలతో మాట్లాడుతున్న జేసీ ప్రశాంత్‌కుమార్

ఆత్మకూరు : మండల పరిధిలోని పంపనూరు గ్రామ సచివాలయాన్ని జిల్లా సహాయ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంపనూరు, పంపనూరు తండా, సింగంపల్లి తండా, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవలు, బడి బయటి పిల్లలను, మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాలలో మౌలిక సదుపాయాలను గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కొండన్న, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీలర్ నియామకానికి దరఖాస్తు చేసుకోండి

గార్లదిన్నె : మండల పరిధిలోని గుడ్డాలపల్లి డీలర్ నియామకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ ఉషారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి, పంచాయతీ పరిధిలో నివాసం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

సత్యసాయి ప్రాజెక్టు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ

ప్రజాశక్తి-ఉరవకొండ

కార్మికుల జీవి తాలతో చెలగాటమాడకుండా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సత్యసాయి ప్రాజెక్టు యూనియన్ ఉపాధ్యక్షులు బాలకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో సత్యసాయి యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన రిలేదీక్షలు శుక్రవారం నాటికి 3వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ పాలకులు, అధికారులు మారుతున్నా కార్మికులకు జీతాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పనులు చేయించినంత బాధ్యతతో జీతాలు ఇవ్వాలన్న కనీస ఆలోచన లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి యూనియన్ నాయకులు మల్లికార్జున, సీనప్ప, బొజ్జప్ప, రంజిత్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయండి : మేయర్ వసీం



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్ : నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా త్వరితగతిన పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేయాలని మేయర్ మహమ్మద్ వసీం సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని నడికివంకలో తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో కొన్ని ప్రాంతాలకు తాగునీటి సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. దీందో యుద్ధప్రాదిపతికన పైప్‌లైన్ పనులు చేపట్టారు. దీంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులతో కలిసి శుక్రవారం పైప్‌లైన్ మరమ్మతులను పరిశీలించారు. త్వరితగతిన పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేసి తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంట కార్పొరేటర్ రహంతుల్లా, డిఇ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమలకు ఇన్‌ఛార్జిని నియమించాలి : టిడిపి

ప్రజాశక్తి-పుట్లూరు

శింగనమల నియోజకవర్గానికి టిడిపి ఇన్‌ఛార్జిని వెంటనే నియమించాలని మండల టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నాయకునిపల్లి గ్రామ శివారులో వెలసిన సుంకులమ్మ ఆలయం వద్ద పుట్లూరు, యల్లనూరు మండలాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్‌ఛార్జి లేక నియోజకవర్గంలో టిడిపి పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ముఖ్యంగా పుట్లూరు, యల్లనూరు మండలాల్లో ఫ్యాక్షన్ ఉండడంతో గొడవలు జరిగితే పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్త ంచేశారు. గతంలో తమ నాయకుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలకు అండగా ఉండేవాడని, అయితే ఇప్పుడు ఒకరి నియోజకవర్గంలోకి ఒకరు వచ్చేందుకు వీలులేకపోవడంతో కార్యకర్తల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఇన్‌ఛార్జిని నియమిస్తే పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇప్పటికైన అధినేత చంద్రబాబు, పార్లమెంట్ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు స్పందించి వెంటనే ఇన్‌ఛార్జిని నియమించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్‌రెడ్డి, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, రామచంద్రనాయుడు, శ్రీనివాసులునాయుడు, రామానాయుడు, సుధాకర్‌నాయుడు, జగ్గయ్య నాయుడు, మురళి, బాలాపురం రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండుగారికుంట సురేంద్ర, గంగాధర్, గోపురాజుపల్లి సుబ్బారెడ్డి, మడ్డిపల్లె శివారెడ్డి, శ్రీనా, బొప్పేపల్లి రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్ష

నార్పల : సుస్థిర అభివద్ధి లక్ష్యాలు సాధించేందుకు నిర్దేశించిన సూచీలపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి సూచీలైన మాతా, శిశు మరణాల రేటు, మహిళల్లో రక్తహీనత లేకుండా చూడటం, పిల్లల్లో వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉండేలాగా చూడటం వంటి అంశాలపై పంచాయతీ, వైద్య, విద్య, ఐసిడిఎస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక అంశాలపై సమాచార సేకరణ, నమోదు కీలకం అన్నారు. గర్భిణులు, శిశుజననాలు, ఐదేళ్లలోపు పిల్లల ఎత్తు, బరువు, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్ల వంటి వివరాలు ఒక్కో శాఖ వద్ద ఒక్కో రకంగా ఉండకూడదన్నారు. డ్రాప్ అవుట్ పిల్లల వివరాలను సేకరించి స్కూల్‌కి వెళ్లేలా చర్యలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణస్వామి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ, ఎఎస్ఒ కృష్ణయ్య, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎంఇఒ కృష్ణయ్య, సూపర్‌వైజర్ శ్రీరాములు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వాణిశ్రీ, ఉమాదేవి మాధవీలత, మండలంలోని ఎఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

అనంతపురం : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు త్వరలో చేపట్టనున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 28వ తేదీ వరకు 3వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్, రాప్తాడు ఇన్‌ఛార్జి సాకే పవన్‌కుమార్, తాడిపత్రి ఇన్‌ఛార్జి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్‌రెడ్డి, అంకే ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, రాయలసీమ ప్రాంతీయ కమిటీ మహిళా సభ్యులు పసుపులేటి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని పేదల దరి చేర్చడమే లక్ష్యం

మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కుందుర్పి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదల దరి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేర్చడమే జగనన్న లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మారుతీశ్వరి రామమూర్తి, ఎంపిపి కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపిపి సోమనాథ్, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, మండల సచివాలయ కన్వీనర్ ఇ.రాము, కె.పి.గోపాల్, కురుబ సంఘం మండల అధ్యక్షుడు ముజీవుల, మండల కన్వీనర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పరిధిలో ఉన్న పలు కాలనీల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అనంతపురంతోపాటు పంచాయతీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసి చంద్ర, వైస్ ఎంపిపి బాలాజీ, సర్పంచి పద్మావతి, ఎంపిటిసిలు మహబూబీ, నారాయణమ్మ, సచివాలయాల కన్వీనర్లు ఆలుమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్లు గౌస్ బేగ్, శ్రీనివాసులు, శ్రీదేవి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్



ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

అనంతపురంసిటీ : రుద్రంపేట పంచాయతీలోని చైతన్య కాలనీ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రుద్రంపేట సిపిఎం నాయకులు లతీఫ్, మద్దన్న కలిసి చైతన్య కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా రోడ్లు, సైడ్ కాలువలు, వంక పక్కన ప్రహరీ, ఇళ్లకు గుత్తలు, డోర్ నెంబర్లు వేయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాలనీ నాయకులు గురుస్వామి, అల్లా బకాష్, రమణ, గురు, ఓంకార్, జహీర్, శాంతి, లక్ష్మీదేవి, ముంతాజ్, ఈడిగ పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు.